# రక్షా బంధం

అనుబంధం ఊపిరిగా బ్రతుకుతున్న అన్నా చెల్లెళ్లకు అంకితం



నల్లా సాయి రెడ్డి




# నా కోసం ఒక్క నిముషం...

అనంతచరాచర జీవరాశుల సృష్టికి మూలమైనటువంటి భగవంతుడు మొదట ఒక్కడిగా అవతరించినా,అనంత విశ్వాన్ని సృష్టించినా అద్భుత శక్తి అలా ఒంటరిగా జీవనము గడపలేక మొదలుగా త్రిగుణాత్మకులకు రూపములుగా త్రిమూర్తులనూ,అనేక ధర్మాలనూ,మహర్షులనూ...సృష్టించి ఆ తరువాతి క్రమంలో మానవులనూ,వారి మధ్య అనుబంధాలనూ...అనేక జీవన విధానాలను అనుసరించి జీవనమును వర్గాలనూ...సృష్టించి,ఆ అలసట తీర్చుకునే క్రమంలో సగుణ అవతారముల పేరిట శిష్టరక్షణ,దుష్టశిక్షణార్థం...వివిధ అవతారాలలో తల్లి గర్భాలయంలో ఉదయించడం జరిగింది.ఓ తల్లి పంచే అనురాగమునూ,ప్రేమను ఆ భగవంతుడు కట్టుబడి తనలీల మానుషరూపమున వర్తించాడనేది,పురాణ వాక్యములు.

సకల చరాచర జీవరాశులల్లో విచక్షణా జ్ఞానంతో ప్రవర్తించే లక్షణం కలిగి,పాప,పుణ్యాలను వాటి ఫలితాలను అనుభవించగలిగిన,అత్యున్నత,దుర్లభమైన జన్మగా వేదముల సాక్షిగా సకల శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.ఈ జీవితానికి కారణమైన"అమ్మ"గర్భాలయం నుండి భూమి మీద కాలుపెట్టిన ప్రతీ శిశువు వేల సంవత్సరాల నుండి తపస్సు చేత పవిత్రతను పొంది,పాపము నుండి ఖర్మఫలమును లయం చేసుకున్న బ్రహ్మఋషిలా,నిర్మాలిన్యముగా భూమిమీద అడుగిడినా శరీరమునందు,వాక్యమునందు,వివిధ కార్యముల యందు దేహము చుట్టు పాప బంధాలను అల్లుకొని,క్రమంగా దైవత్వం నుండి దానవత్వానికి దిగజార్చుకుంటున్నాడనేది నిజం..

దైవ వశమున ఓ జీవికి ఏదో ఓ సందర్భంలో మార్పు తథ్యం...వారి ఆలోచనలు ప్రవర్తనలు సరియైన దారిలో ప్రయాణించుటకు కావలసిన వత్తిడితో కూడిన కష్టసుఖాల సమాహారం జీవితం...వజ్రం తయారవ్వాలంటే దానిని ఎన్నో కోణముల నుండి తగిన విధంగా సాన పట్టవలసిందే..బంగారం మాములు లోహంగా మెరుపును కలిగి ఉండదు...భరించ లేనంత ఉష్ణాన్ని తట్టుకొని నిలబడవలసిందే కదా...అలానే ఖర్మ వశానన్నో లేక పరిస్థితుల వలన పొందిన మార్పు వల్లనో ఉత్తమ జన్మలు “ఉత్త”మా జన్మలు అవుతున్నాయి.

ఓ మనిషి మంచితనంలో జీవించడానికి ఎన్నో ఒత్తిడులను తట్టుకొని నిలబడవలసి వస్తుంది ఓ సందర్భంలో చుట్టూ ఆధారములను కోల్పోయి ఆత్మీయ బంధాల కోసం ఒంటరిగా ఎదురు చూస్తూంటాడు..ఆ సమయంలో చేయూతనిచ్చే ఆధారమవ్వాలి..ఆ కష్టాలను తట్టుకుంటూ మంచి సంస్కారాలను పొందుతాడు.విశ్వాసం...ఈ విశ్వాసానికి నా రచనా పైత్యం తోడవడం వల్లనే ఈ దీర్ఘకవితగా రూపొందింది.

తప్పులు జరిగి ఉంటే,నా రచన మిమ్ములను బాధించి ఉంటే క్షమించండి..మళ్లీ కలుస్తాననే ఆశతో...

కృతజ్ఞతలు...

మీ...

నల్లా సాయి రెడ్డి

# అంకితం

ఈ వేద భూమిలో నాకు జన్మనిచ్చి,నా సంస్కారమునకు,నాలో గల ప్రతీ సద్భావనకు కారణ భూతులైన నా తల్లిదండ్రుల పాదపద్మాలకూ...జన్మత: వచ్చిన సంస్కారాలను,నడతనూ ఉత్తమ దశలో ఆభరణములుగా తీర్చిదిద్దిన నా ఉపాధ్యాయులకు...నా ప్రతీ అడుగులో నాకంటూ ఓ ధైర్యాన్నిచ్చిన నా చెల్లెలు జ్యోతికి ప్రేమపూర్వక అంకితం...రక్షా బంధన్ కానుకగా ఓ అన్నయ్యగా ఇంతకన్నా ఏమివ్వగలను...?తల్లి...నీ ప్రేమానుబంధమే నన్ను ప్రతీక్షణం ప్రోత్సహించేది.

మీ...

నల్లా సాయిరెడ్డి




సముద్రంలో అలలు ఎగసిపడుతున్నాయి
ఆకాశంలో కారు మబ్బులు కమ్ముతున్నాయి
పక్షులన్నీ భయం భయంగా
గోల గోలగా అరుస్తూ...గూడు చేరుతున్నాయి
నక్కల ఊళల మధ్య
లోకం భయానకంగా ఉంది
నిప్పు నేల నింగి నీరు పంచభూతాలు
మింటిని అందుకోవాలనీ...
ఈ లోకంలో కొత్త సృష్టిని ఆపాలనీ,
గగ్గోలు పెడుతూ...పరుగులు తీస్తుంటే,
ఆ సమయాన్ని కళ్లారాచూసిన,
అగ్నిపర్వతం మనసులో లావాలా,
మరుగుతుందనీ గండు శిలలను కరిగిస్తూ...
మొత్తాన్ని తనలో కలుపుకోవాలనీ,
ఆశగా చేయి సాచి అందుకున్నట్లు
లావాను చిమ్ముతుంది క్రోదంతో
పర్వతాలలో ఉన్న జీవరాశులు

చెట్లు,చేమలు పరుగెత్తలేక
చివరి ప్రయత్నంగా ఆకాశాన్ని చూస్తే,
కాలమేఘమె తప్ప,చినుకు లేదు.
లోకాన్ని కమ్మేయాలనీ,
పర్వతాలను ఆబగా మింగేయాలనీ,
ఆకాశం ఎదురు చూస్తుంటే
ఆ మేఘం మాటున సూర్యుడు
దోబూచులాడుతున్నాడు
జలరాశులు ఏకమౌతున్నట్లు
ప్రకృతికి ప్రళయం సమీపిస్తున్నట్లు
అలలు అలలుగా ముంచేస్తున్నట్లు
ఆ నీరు భయపెడుతుంది
మళ్ళీ సునామీని మోసుకొస్తున్నట్లు
ప్రాజెక్టులను దాటుకొని,గట్లను పొంగుతూ
కాలువలను పొంగిస్తూ...




జనావాసాలను,జనాలను
అనాధలను చేసే యత్నంలో
నీటి అలలు రాక్షసంగా మీదికొస్తుంటే
దిక్కుతానై ఉంటానని చెప్పిన
ఆ దైవం,ఆలయంలోనే
నీటి మధ్యన చిక్కుకొని సహాయం కోసం
అర్ధిస్తూన్నారు..నాకన్నా ముందే
పక్షిలా ఎగిరిపోలేను...
రాయిలా ఉండిపోలేను
చలించడానికి ఇక మార్గంలేదు
అయినా బ్రతకాలనే
నా ఆశ మాత్రం చావలేదు.
ఎక్కడో ఏదో చిరు ఆశ
నాకంటూ ఆ చీకటిలో కూడా
ఓ కాంతిరేఖ కనిపిస్తూనే ఉంది
మొగలిపొదల్లో నాగరాజులు
మణుల మిళమిళలతో...

తళుకులీను మిన్నాగులన్నీ
ఇన్ని రోజులుగా నింపుకున్న
విషాన్నంతా కక్కేపనిలో
దొరికిన ప్రతి ప్రాణిని
విలవిల లాడునట్లు కాటేస్తూ...
ఏమిజరగనట్లు వెళ్లిపోతూ,
చోద్యం చూస్తున్నాయే తప్ప
ఎవరినీ ఎవరూ పట్టించుకునే స్థితిలో
ఉంటారని పొరపాటు పడలేదు
కొన్ని యుగాలుగా కొండలు
నీటికోసం ఎదురు చూస్తూ
నెర్రెలిచ్చిన ప్రతి పగులు నుండి
వేడి సెగలు తప్ప,నీరు లేదు
ఆ సమయంలో ఆర్తిగా
గొంతెత్తి చూసిన భూమాతకి
దాహం తీర్చేందుకు ఏ మేఘాలు లేవు
సూర్యుని మింగేసే ఆ నల్ల మబ్బులు తప్ప

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2061**

* * *